విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 9, డిసెంబర్ 2023

పంటనష్టంపై కాకి లెక్కలు..!!

-కరువు రైతులను ఆదుకోకపోతే తీవ్ర పరిణామాలు-సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ హెచ్చరిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : వాతావరణంలో మార్పుల కారణంగా ఖరీఫ్‌లో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, కరువు మండలాల ప్రకటన చేయడానికి ప్రభుత్వం కాకి లెక్కలు చూపి అన్యాయం చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర బృందాన్ని పిలిపించి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి యుద్ధప్రాతిపదికన రైతాంగాన్ని ఆదుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం కళ్యాణదుర్గం లో నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 28 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారని గుర్తుచేశారు. బొమ్మనహాల్, బెలుగుప్ప, ఎల్లనూరు మండలాలను కరువు మండలాల్లో చేర్చలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కమిటీ వేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాల్సి ఉండగా ఏకపక్షంగా ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసిం దన్నారు. జిల్లాలో 1.69 వేల మంది రైతులు 1.79 వేల హెక్టార్లలో పంట సాగు చేస్తే కేవలం 261 కోట్లు మాత్రమే నష్టపోయి నట్లు కాకి లెక్కలు చూపారని ఇదంతా లోపభూయిష్టంగా ఉందన్నారు. పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో రైతాంగ ఉంటే కనీసం పంటల బీమా, పంట నష్టపరిహారం అందించలేదని గుర్తు చేశారు. తుఫాన్‌లో అతలాకుతులమవుతున్న రాయలసీమ రైతాంగాన్ని ఆదుకోవడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సాయం అందించాల్సింది పోయి ప్రధానమంత్రి కిసాన్ సహాయం కింద ఇచ్చే అరకొర సాయంతో కలిపి జగన్ ప్రభుత్వం రైతులకు 11,500 మాత్రమే ఇస్తుందని ఇది ఏ మూలకు చాలదన్నారు. ఇటీవల పుట్టపర్తికి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి సాయం అందించినట్లు ప్రకటించాడని నేటికీ రైతుల ఖాతాల్లోకి జమ కాలేదన్నారు. 30 ఏళ్ల కిందట ఇలాంటి కరువు చూసినట్లు రైతులు తెలుపుతున్నారని గంజి కేంద్రాలు ఏర్పాటు చేస్తే చాలాచోట్ల రైతులు ఎగబడ్డారన్నారు. ఇవన్నీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనబడ లేదా అని ప్రశ్నించారు. వాణిజ్య పంటలకు, పండ్ల తోటలకు, వేరుశెనగ ఇతర అంతర పంటలకు పరిహారం ప్రకటించాలన్నారు. పంటల నష్టం అంచనా వేయలేని వ్యవసాయ అధికారులు పరిహారం ఎలా అందిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 93 లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే కేవలం 16 మంది రైతులు మాత్రమే నష్టపోయినట్లు కాకి లెక్కలు చెబుతున్నారని, పసల్ బీమా కింద ఇంతవరకు రైతుకు కట్ట లేదని ప్రభుత్వం తరఫున ఉచిత బీమా అంటూ జగన్మోహన్‌రెడ్డి గొప్పలు చెప్పుకున్నారని అన్నారు. హెచ్.ఎల్.సి ఆధునికీకరణ చేపట్టకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరు రాలేదని ఫలితంగా వరి నాట్లు వేయడానికి రైతులు ముందుకు రావడం లేదన్నారు. బచావత్, బ్రిజేశ్ ట్రిబ్యునల్ అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీటి పంపకాలపై నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. కృష్ణడెల్టా, రాయలసీమ అంతా ఎడారిగా మారబోతుందని హెచ్చరించారు. తెలంగాణ ఎన్నికల్లో కేసీఆర్‌కు లాభపడే విధంగా జగన్మోహన్‌రెడ్డి, బిజెపి ప్రభుత్వాలు నాటకాలు ఆడాయని నాగార్జునసాగర్ డ్యాంపై పోలీసులను మోహరించి కాంగ్రెస్‌ను ఓడించాలని చూసారని అయితే ప్రజలు దీన్ని నమ్మలేదన్నారు. ఈనెల 10న అనంతపురంలో లౌకిక పార్టీల ఆవశ్యకతను ప్రజలకు వివరించేందుకు వీకే మెమోరియల్ హాల్లో సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజర వుతున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి ఓంకార్, మండల కార్యదర్శి ఆంజనేయులు, నాగరాజు నాయక్, గోపాల్,

చందనలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని చందన గ్రామం సర్వేనెంబర్ 728లో మురళీకృష్ణ స్టోన్ క్రషర్స్ వారు 10.0 హెక్టర్స్, ఎస్ఎస్ మినరల్స్ కామినేని శ్రీనివాసరావు 9.165 హెక్టర్స్ సాలిన డోలోమెట్ ఉత్పత్తి 48.821 టిపిఏ మైనింగ్ పర్యావరణ అధికారుల అనుమతులు కోరగా శుక్రవారం రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు మైనింగ్ కోసం తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో నూతన మైనింగులు వద్దని, గత మైనింగుల వల్లే చాలా నష్టపోయామని అన్నారు. అప్పట్లో మైనింగ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఉపాధి దొరుకుతుందని, గ్రామం అభివృద్ధి చెందుతుందని భావించామని.. అయితే మైనింగ్ బ్లాస్టింగ్ లో వెలువడే దుమ్ము ధూళి పంట పొలాలపై పడి పంటలు చేతికి అందక గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అదేవిధంగా గొర్రెలు, మేకలు, ఆవులకు గడ్డికరువైందని, మైనింగ్ యజమానులు మైనింగ్ అనుమతులకు ముందు గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని.. రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటిస్తామని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడం ఇచ్చారని, అయితే గత మైనింగ్ యజమానులు ఇంతవరకు ఏమీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేస్తేనే నూతన మైనింగులకు మద్దతు ఇస్తామని తెగేసి చెప్పారు. అనంతరం మైనింగ్ యజమానులు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయలు కల్పిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో కరువు నివారణకు ఉపాధి పనులు కల్పించాలి

- 14న విజయవాడలో వ్య.కా.సం ధర్నా..
- వ్య.కా.సం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి సంయుక్తంగా డిమాండ్ చేశారు. ఆ సంఘం చేపట్టిన గ్రామీణ కష్టజీవుల ధర్నా కరపత్రాలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో విడుదల చేశారు. శుక్రవారం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక అనేక మంది వ్యవసాయ కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని ప్రభుత్వం వెంటనే వలసలు ఆపే దిశగా ఆలోచించాలన్నారు. ఇటీవల కరువు మండలాలు ప్రకటించారేగాని కరువు సహాయక చర్యలు చేపట్టిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. వెంటనే కరువు మండలాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 14న విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నామని గ్రామీణ ప్రజలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి పెదయ్య, ఉపాధ్యక్షుడు నాగరాజు, సహాయ కార్యదర్శులు తిరుపాలు, నాగమణి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

హంద్రీనీవా నీటిని జీబీసీకి మళ్లించి పంటలు కాపాడండి..

జాయింట్ కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఉరవకొండ: విడపనకల్లు మండలంలో గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కింద వేలాది ఎకరాల్లో సాగైన పంటలకు నీరు లేక ఎండు దశకు చేరుకున్నాయని, వెంటనే ఆ పంటలకు నీరిచ్చి కాపాడాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆ మండల రైతులు, ప్రజా ప్రతినిధులు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌ను శుక్రవారం కలసి విన్నవించారు. విడపనకల్లు మండలంలో ప్రస్తుతం సాగైన పంటల పరిస్థితులను వివరించారు. ఈ ఏడాది వర్షాభావం కారణంగా తుంగభద్ర నుంచి నీటిని ముందుగానే నిలిపివేశారని, అయితే గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ (జీబీసీ) కింద రైతులు ఎప్పటిలాగే 30 వేల ఎకరాల్లో మిరప, శనగ తదితర పంటలను సాగు చేసారని వివరించారు. హెచ్ఎల్‌సీ కెనాల్‌కు నీటిని నిలిపివేసిన కారణంగా పూత, పిందె దశలో ఉన్న ఆ పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. హంద్రీనీవా కెనాల్ నుంచి హెచ్ఎల్‌సికి నీటిని మళ్లించి జీబీసీకి ఇవ్వాలని కోరారు. ఒక్క తడి ఇచ్చినా పంటలు చేతికొచ్చే పరిస్థితి ఉంన్నారు. స్పందించిన కేతన్ గార్గ్ తక్షణమే పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

కనేకల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి..

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు శాంతరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతియుతంగా ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంజినేయులు మాట్లాడుతూ మండలంలో డిగ్రీ కళాశాల రావడం ప్రభుత్వానికి, పోలీసు అధికారులకు ఇష్టం లేనట్టుందని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేంత వరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా వెనకడుగు వేసే పరిస్థితి లేదన్నారు. అదేవిధంగా కనేకల్ మండల వ్యాప్తంగా గ్రామ విద్యార్థిని విద్యార్థులు చదువుకోవాలంటే ఉరవకొండ, రాయదుర్గం లేదా అనంతపురం జిల్లాకు వెళ్లి చదువుకోవాల్సి వస్తోందని, ఈ ప్రాంతాలకు వెళ్లాలంటే చుట్టూ 30 కిలోమీటర్లు, కళ్యాణదుర్గంకి వెళ్ళిన 40 కిలోమీటర్లు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబా ఫక్రుద్దీన్, యాకోబ్, రమేష్, ప్రదీప్, దేవరాజ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం పట్టణంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని ఉప రవాణా కమిషనర్ వీర్రాజు శుక్రవారం ప్రారంభించారు.కార్యక్రమంలో ఆరడీఓ సురేష్ నాయుడు, డీఎస్పీ మునిరాజా, రవాణాశాఖ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్‌శాఖ అధికారులు, కేజీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు కార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతినెల 35 మంది మరణిస్తున్నారని, 80 మంది వరకు గాయాల పాలవుతున్నారని తెలిపారు. సీట్‌బెల్ట్ ధరించకపోవడం లేదా హెల్మెట్ ధరించకపోవడం, మితి మీరిన వేగం, మైనర్లు డ్రైవ్ చేయడం, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. నియమాలు పాటిస్తే క్షేమంగా ఇంటికి చేరాలని కోరారు.

తమ్ముడిని గొడ్డలితో నరికి చంపిన అన్న..

విశాలాంధ్ర-శెట్టూరు : మండలంలోని కనుకూరు గ్రామంలో చిన్న విషయానికి గొడవపడి తమ్ముడిని గొడ్డలితో నరికి చంపాడు ఓ అన్న. తల్లి గొల్లమల్లక్క (55) శెట్టూరు పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు వివరాలు వెల్లడించారు. గొల్లమల్లక్కకు గొల్లరవి, గొల్ల కృష్ణమూర్తి కుమారులు, కూతురు గొల్లభారతి సంతానం. పెద్దకొడుకు గొల్లరవి కూలి పనులకు పోయేవాడు. రెండో కుమారుడు గొల్ల కృష్ణమూర్తి సెంట్రింగ్ పనులకు పోతున్నాడు. గురువారం ఉదయం రవి, తమ్ముడి కృష్ణమూర్తి సెల్‌ఫోన్ తీసుకుని కళ్యాణదుర్గానికి పోయాడు. కృష్ణమూర్తి తన మోటార్ సైకిల్ వేసుకుని పోయాడని ఆగ్రహం చెందాడు. రవి నుదుటి మీద కట్టు కట్టి వుండగా తల్లి గమనించి ఏమిజరిగిందని ప్రశ్నించగా సెల్ తీసుకుని పోయినందుకు కృష్ణమూర్తి కళ్యాణదుర్గంలోని వాల్మీకి సర్కిల్ లో తనను రాయితో కొట్టాడని చెప్పాడు. అనంతరం రవి తమ్ముడితో నన్నే కొడుతావా.. నీ అంతు చూస్తాను అని చెప్పగా తల్లి ఇద్దరికీ సర్దిచెప్పింది. తర్వాత గురువారం రాత్రి భోజనం చేసిన తర్వాత చిన్నకొడుకు కృష్ణమూర్తి ఇంటి మొదటి రూములో పడుకోగా తల్లి మల్లక్క, తన కూతురు భారతితో కలసి లోపలి రూంలో నిద్ర పోయారు. మల్లక్క అల్లుడు బుడకప్ప, పెద్ద కొడుకు రవి ఇంటి పక్కన వారుపాగు కింద పడుకున్నారు. అయితే అర్ధరాత్రి సమయంలో కృష్ణమూర్తి ముఖంపై అన్న రవి గొడ్డలితో గట్టిగా కొట్టాడు. అతని బావ బుడకప్ప వచ్చిచూడగా కృష్ణమూర్తి గొడ్డలితో పాటు పరారయ్యాడు. కృష్ణమూర్తి ముఖంపై కుడివైపున మూడు బలమైన నరుకుడు గాయాలై చనిపోయి ఉన్నాడు. తల్లి ఫిర్యాదు మేరుంక శెట్టూరు ఎస్సై రాంభూపాల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీవీకెకె ఐటీలో ఘనంగా ఇంటర్ కళాశాల క్రీడాపోటీలు

విశాలాంధ్ర-జెఎన్‌టియూఏ : అనంతపురంలోని పివికేకే ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నుండి మూడురోజుల పాటు, శ్రీ బాలాజీ విద్యా సంస్థల జూనియర్ కళాశాలల మధ్య క్రీడా స్పోర్టెక్ - 23 23 పోటీలును జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి పీ. నరసింహ రెడ్డి,కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, రిటైర్డ్ కేరళ డీజీపీ శంకర్ రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ కిషోర్ పల్లె మాట్లాడుతూ " కళాశాలలో విద్యతో పాటు క్రీడలు అంతర్భాగమని అన్నారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులెందరో జె.ఎన్.టి.యూ యూనివర్సిటీ బృందాలలో ప్రాతినిథ్యం వహించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి సంవత్సరం విధిగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల ఇంటర్ కళాశాల ల మధ్య క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్ బాల్, హైజంప్, లాంగ్ జంప్ లాంటి ఎన్నో క్రీడలతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని నిరంత సాధనతోనే క్రీడలలో విజయం సాధిస్తారన్నారు. పీ.నం "సింహారెడ్డి మాట్లాడుతూ" పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో ఇంత ఘనంగా జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, బాలాజీ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.వైభవ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం

విశాలాంధ్ర-శెట్టూరు: బాల్య వివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వనిజ అక్కమ్మ, పేర్కొన్నారు. శుక్రవారం ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ సిడిపిఓ వనజ అక్కమ్మ, ఆర్‌డీటీ సెక్టర్ టీం లీడర్ ఆదినారాయణ, మండల విద్యాధి కారి శ్రీధర్ హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని తెలియజేశారు. చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగానూ తీవ్రమైన ఒత్తిడికి గురికావడం ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలిపారు.

లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.. బళ్లారి జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బళ్లారి జిల్లా కలెక్టర్ ప్రశాంతి మిశ్రా పేర్కొన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు సరిహద్దు రాష్ట్ర ప్రాంతాల్లో జరగకుండా చట్టం కఠినంగా అమలు చేసేందుకు రెండు రాష్ట్రాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కృషి చేయాలన్నారు. అధికారులు బళ్ళారి జిల్లాలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా, ఆరోగ్య అధికారి డా.ఈ.బి.దేవి మాట్లాడుతూ బళ్ళారి, తుముకూరు, చిత్రదుర్గ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనంతపురం జిల్లాకు చెందిన మండలాల పరిధిలో లింగ నిష్పత్తి చాలా తక్కువగా ఉందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దుల్లోని గర్భవతులు సరిహద్దు ప్రాంతం అయిన పక్క జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నట్లు అనుమా నాలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమాచారం బదిలీ చేసు కోవడం ద్వారా కఠిన చర్యలు తీసుకోవడానికి అవకాశం ముంటుందని తెలిపారు. భ్రూణ హత్యల నిషేధ చట్టం పకడ్బందీగా అమలు పరచేందుకు ఇరు రాష్ట్రాల ఆరోగ్య అధికార్లు కలిసి పనిచేయాలన్నారు.

అనంతపురం జిల్లాలోని శెట్టూరు, కుందుర్పి మండలాలు రాష్ట్రంలోని అన్ని మండలాల కంటే తక్కువ లింగ నిష్పత్తి, ఆందోళన కల్గిస్తుందని తెలిపారు. అనంతపురం, బళ్ళారి, తుముకూరు, చిత్రదుర్గ జిల్లాల పరిధిలోని సరిహద్దుల్లో నడుస్తున్న స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, తరుచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని అధికారులు తీర్మానించారు.

నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు సాగుచేసిన వేరుశనగ, కంది, పత్తి ఆముదము, మొక్కజొన్న,కంది తదితర పంటలను రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు పంట నష్టపరిహారం బీమా సౌకర్యాన్ని తక్షణమే మంజూరు చేయాలని రైతు సంఘం నాయకులు మధుసూదన్ నాయుడు, రంగారెడ్డి శుక్రవారం ఉరవకొండ తాసిల్దార్ శ్రీధర్ మూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పరిహారం ఇవ్వాలని, ఒక ఎకరాకు 50 వేలు ఇవ్వాలని వర్షా భావం వల్ల విత్తనం వేయలేని రైతులకు 30 వేలు ఇవ్వాలని,కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం అందించాలని, వలసలను నివారించడానికి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు కొనసాగించి 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల బ్యాంకు అప్పులు మాఫీ చేసి, గ్రామాల్లో పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆత్మహత్య చేసుకున్న రైతులకు 10 లక్షల రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర-యాడికి: స్కిల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా నష్టపోయిన ప్రతి పంటకు నష్ట పరిహారం అందించాలని ఎమ్మార్వో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కి యాడికి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.

వైసీపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి..

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబును సీఎం చేసుకుని వైసీపీ పాలనకు చరమగీతం పాడుదామని టిడిపి మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రామనేపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగన్ అధికారం చేపట్టిన నాలుగున్నర ఏళ్లలో ఏపీకి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబును జైలుకు పంపించారన్నారు. అనంతరం చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించి గ్యారెంటీ పత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో కురువ సాధికారత రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ సర్పంచు సాకే తిరుపాలు, మన్నల రాము, మన్నల శ్రీనివాసులు, టీడీపీ నాయకుడు లక్ష్మన్న, గేట్ సత్తి, లక్ష్మీనారాయణ, అంజనప్ప ఉన్నారు.

వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

విశాలాంధ్ర-రాయదుర్గంరూరల్: వైసిపి నాయకుడు బిటిపి గోవింద్ నోరు,ఒళ్లు అదుపులో పెట్టుకోవాలని మాట్లాడాలని టీడీపీ జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు మల్లి హితవుపలికారు. శుక్రవారం ఉదయం ఆయన రాయదుర్గం టీడీపీ కార్యాలయం లో మాట్లాడారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ర్యాలీకి వచ్చిన అపూర్వ స్పందనను జీర్ణించుకోలేక వైసిపి నాయ కులు ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారన్నారు. నియో జకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వేలాది మంది దళిత సోదరులను చూసి కడుపు మంట తో మా నాయకుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఏస్ రాజుపై విమర్శలు చేయడం తగదన్నారు. వైసిపి నిర్వహించిన సామాజిక సాధికార బస్ యాత్రకు రాని స్పందన దళిత శంఖారావానికి వచ్చినందున ఎమ్మెల్యే "కాపు" కడుపు మంట తట్టుకోలేకపోతున్నాడన్నారు. వైసీపీ బస్ యాత్రలో జనం లేక అది కాస్త తుస్ యాత్రగా మారిందని ఎద్దేవా చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో దళిత సోదరులు అంతా ఏకమై ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ఇంటికి సాగనంపుతామని హెచ్చరించారు. ఈ కాలవ శ్రీనివాసులుని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆనంద్, చిన్నికృష్ణ, ఆటో మల్లేషు, జిల్లా అధికార ప్రతినిధి బిటిపి అంజి, ఐటిడిపి రవిచంద్ర, బిటిపి మంజునాథ, రమేష్, నాగరాజు, దేవరాజు పాల్గొన్నారు.

మిరప పంటపై వైరస్ ప్రభావం

వందలాది ఎకరాల్లో ఎండిన పంట

బాధిత రైతులను ఆదుకోవాలి - సీపీఐ నేతలు

విశాలాంధ్ర-ఉరవకొండ: విడపనకల్లు మండలంలో వివిధ గ్రామాల్లో రైతులు సాగుచేసిన మిరప పంటకు వైరస్ సోకడంతో వందలాది ఎకరాలలో మిరుప పంట పూర్తిగా ఎండిపోయింది. పంట చేతికి వచ్చే సమయంలో ఈ వైరస్ ప్రభావం రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. వైరస్‌సోకి పంటలు ఎండిపోతుంటే వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు ఒక్కరు కూడా పొలాలను పరిశీలించేందుకు వెళ్లకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సిపిఐ నాయకులు చెన్నరాయుడు గడేకల్లు గ్రామ సమీపంలో వైరస్‌సోకి ఎండిపోయిన మిర్చి పంటను పరిశీలించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఎకరాకు లక్ష రూపాయలు వరకు పెట్టుబడులు పెట్టి మిరప పంటను రైతులు సాగు చేశారని, అయితే పంట చేతికొచ్చే సమయంలో వైరస్ ప్రభావం వల్ల పంట మొత్తం ఎండిపోయిందన్నారు. పంట చేతికే రాదని తెలిసి చాలామంది రైతులు పంటను మేకలు, గొర్రెలకు వదిలేశారన్నారు. అనేకమంది రైతులు అప్పులు చేసి భూములను కౌలుకు తీసుకుని మిరప పంటలు సాగు చేశారని ఈ విధంగా వైరస్ సోకడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.కళ్ళు ముందే చేతికొచ్చిన పంట ఎండిపోతుంటే రైతుల కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్న వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు పొలాలను పరిశీలించి ఎందుకు మిరప పంటలు ఎండిపోతున్నాయి ఏ వైరస్ సోకింది వైరస్ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే సలహాలు సూచనలు ఇవ్వడానికి రాకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని మిరప పంటకు ఏ వైరస్ సోకినతో గుర్తించాలని కోరారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 9, డిసెంబర్ 2023

సమన్వయంతో ఓటర్ జాబితా తయారు చేయండి

- ఆర్‌డీఓ రమేష్ రెడ్డి


మాట్లాడుతున్న ఆర్డీవో రమేష్‌రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు నమోదు జాబితా తయారీలో జాగ్రత్తలను పాటిం చాలని, అదేవిధంగా బీఎల్వోలు, బీఎల్ఏలతో సమన్వ యంగా ఉంటూ, పారదర్శకతో విధులు నిర్వర్తించినప్పుడే విజయాన్ని సాధిస్తామని ఆర్డీవో రమేష్ రెడ్డి తెలిపారు. శు క్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజా ప్రతినిధులకు కలిగిన అనుమానాలను నివృత్తి చేశారు. వారు గతంలో ఇచ్చిన ఫిర్యాదులకు తగు వివరణ ఇస్తూ జాబితా పంపిణీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని, ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పు లు, తొలగింపులు నూతనంగా చేర్చుట లాంటి అంశాలలో పారదర్శకతో, బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించాలని తెలిపారు. బీఎల్‌వోలు ఎన్నికల నియమ నిబంధనలను పాటిం చి నియోజకవర్గంలో అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని పార్టీ ప్రతినిధులు తమ రాతరూపకంగా ఫిర్యాదులు విచారణ జరిపి న్యాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ యుగేశ్వరీ దేవి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత విద్యార్థులదే..

- అసిస్టెంట్ డైరెక్టర్ జి.కృష్ణయ్య, ఈఓఆర్‌డీ మమతా దేవి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యతను నేటి డిగ్రీ విద్యార్థులు, కుటుంబ సభ్యులు బాధ్యతగా తీసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్-జి.కృష్ణయ్య, ఈఓఆర్డి-మమతాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్పీ సర్కిల్లో గల శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు ఓటు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే 2024 ఎన్నికల్లో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందే అవకాశం ఉందని తెలిపారు. నూతన ఓటుకు ఫారం-6. సవరణకు ఫారం-8, ఫారం-7 తొలగిం పునకు, అదేవిధంగా ఓటర్‌కార్డు ఆధార్ కార్డుకు లింకు చేయు టకు ఫారం-6 బి దరఖాస్తు చేయాలని తెలిపారు. ఆధార్ కార్డ్/రేషన్ కార్డ్/ కరెంట్ బిల్లు/ బ్యాంక్ పాస్బుక్/ వయసు ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను జతచేసి, బీఎల్ఓ లేదా సచివాలయం లేదా రెవెన్యూ ఆఫీసులో సమర్పించుటకు ఈనెల తొమ్మిదో తేదీ చివరి రోజు అని తెలిపారు. ప్రిన్స్ ప్రిన్సిపాల్ మల్లికార్జున అధ్యక్షతన జరిగింది. ఓటు నమోదు, వినియోగం మన హక్కు అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థి నులు, కరస్పాండెంట్ జగదీష్, అధ్యాపకులు-శ్రీనివా సులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది.. ఓటు హక్కు మన హక్కు అని, ఓటు వజ్రాయుధం లాంటిదని సూర్య హై స్కూల్ హెచ్ఎం నరేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భం గా విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబం లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, తద్వారా మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, ప్రభావతి, జ్యోతి, కళావతి, అక్రుంబి, హేమ పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేసేంతవరకు పోరాటాలు ఆగవు

ధర్మవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి విజయ రాఘవేంద్ర

విశాలాంధ్ర-ధర్మవరం: భూ యాజమాన్య హక్కుచట్టం రద్దు చేసేంత వరకు పోరాటాలు ఆగవని ధర్మవరం బార్ అసోసియేషన్ కార్య దర్శి విజయ రాఘవేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించి తమ నిరసన తెలియజేశారు. అనంతరం విజయ రాఘవేంద్ర తోపాటు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ రెండ్రోజులుగా నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడం దారుణమన్నారు. అందుకే కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక మైన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. కొత్త చట్టం ప్రకారం స్థిరాసి విషయంలో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లా స్థాయి ట్రిబ్యునల్‌కు అప్పగిస్తారన్నారు. ఈ ట్రిబ్యునల్ నిర్ణయంపై అప్పీలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ పై అవకాశం ఉంటుందని తెలిపారు. వీరిపై రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉంటుందని సామాన్యుడికి అన్యా యం జరిగే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జానపాటి మోహన్ తెలిపారు. తొలుత పట్టణంలోని పాత్రికేయులందరికీ సమావేశ ఆహ్వానం పంపి, తదుపరి సమావేశంలో పలు విషయాలను చర్చించిన తర్వాత నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, అధ్యక్షులుగా జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శిగా మురళీగౌడ్, కోశాధికారిగా పతకమూరి నాగభూషణం, లీగల్ అడ్వైజర్ గా భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా టీవీ9 ప్రసాద్, పామాల నాగేంద్ర, రాము, సంద్ర రమేష్, గజ్జల రాజా, సహాయ కార్యదర్శులుగా రమేష్, మహేశ్వర్ రెడ్డి, మజ్జిగ భాస్కర్, ప్రతాపరెడ్డి, భాను ప్రసాద్, గంటపార నాగరాజు, ఖాదర్ భాషాతో పాటు కార్యవర్గ సభ్యులను, గౌరవ సలహాదారులను ఎన్నుకు న్నారు. కొత్తగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికా రులు, ప్రభుత్వాల దృష్టికి తెచ్చి, న్యాయం చేస్తామని ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి పాటుపడతావని తెలిపారు.

అభివృద్ధికి.. సంక్షేమానికి మారుపేరు వైఎస్ జగన్

- వైఎస్సీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు
- మోసం చేయడమే చంద్రబాబు నైజం
- బూదిలిలో గ్రామ సచివాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఆర్‌బికే కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాల గుండ్ల

విశాలాంధ్ర-గోరంట్ల: అభివృద్ధికి సంక్షేమానికి మారుపేరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా వైసీపీ అధ్యక్షులు,పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మాల గుండ్ల ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాల గుండ్ల మాట్లాడుతూ.. చంద్రబాబుకు,ఆయన కుమారుడు లోకేష్‌కు గ్యారెంటీ లేదని.. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో గత 2014 నుండి 2019 వరకు ఏమి చేశారని ఓటీపీల అవతారం ఎత్తారని ప్రశ్నించారు. చంద్రబాబును టిడిపి నాయకుల మాటలు నమ్మి ఎవరూ ఓటీపీలు చెప్పరాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికా రంలోకి వచ్చిన తర్వాత గతంలో జరగని అభివృద్ధి 4 ఏళ్లలో చేసి చూపించా రని తెలిపారు, మళ్లీ జగన్ ముఖ్యమంత్రిగా కావాలని లేకపోతే అభివృద్ధి సంక్షేమం కుంటుపడుతుందన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పెనుకొండ నియోజకవర్గంలోనే గతంలో ఎన్నడు జరగని అభివృద్ధి ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ చేసి చూపించారని తెలిపారు అలాగే గోరంట్ల మండలంలోనే బూదిలి గ్రామపంచాయతీలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందని తెలిపారు. బూదిలి వద్ద గల చిత్రావతి బ్రిడ్జి ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదలకు ధ్వంసం కావడంతో వెంటనే అడిగిన తక్షణం దాదాపు 8 కోట్లకు పైగా మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపీపీ ప్రమీల, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచ్ రామాంజ నేయులు, సింగిల్ విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, డాక్టర్ భాష, తహసిల్దార్ రంగనాయకులు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫ్రక్రుద్దీన్, వైస్ ఎంపీపీ నాగభూషణ్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ నూర్ మొహ మ్మద్, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, పెనుకొండ జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, సర్పంచులు అశ్వర్థరెడ్డి, ప్రభాకర్‌రావు, సరోజ నాగేనాయక్ పాల్గొన్నారు.

జిల్లేడుబండ ప్రాజెక్టు బాధితులకు న్యాయంచేస్తాం

భూమి కోల్పోయిన రైతులకు తగిన పరిహారం ఇస్తాం
రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు..
భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్వాసితులకు కచ్చితంగా న్యాయం చేస్తామని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండలం మంగళ మడక, పొదరాళ్ల పల్లి గ్రామాల్లో ఆయన శుక్రవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో పరిటాల శ్రీరామ్ కు అనూహ్య స్పందన కనిపించింది. కార్యకర్తలు, నాయకులతో పాటు గ్రామస్థులు సైతం భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. శ్రీరామ్ ప్రతిఒక్కర్నీ ఆప్యాయంగా పలుక రిస్తూ, ఇంటింటికీ వెళ్లి మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరిం చారు. సూపర్ సిక్స్ పథకాల వలన కలిగే లబ్ధిని వివరించారు. ఏ ఇంట్లో ఎంత మంది ఏ పథకానికి అర్హులవుతారు.. ఈ పథకాల వలన ప్రతి కుటుంబానికి ఎంత మేలు జరుగుతుందన్నది తెలియజేశారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను శ్రీరామ్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లేడుబండ ప్రాజెక్టు విషయంలో ముంపు బాధితుల రైతుల కు జరిగిన అన్యా యంపై అధికార పార్టీ అనుసరిస్తున్న వైఖరి మీద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అసలు రైతుల అభిప్రాయాలు సేకరించకుండా వారి భూములు లాగేసుకుని ఇలా ప్రాజెక్టు కట్టాల్సిన అవసరం ఏముందన్నారు. రైతులను ప్రభుత్వం ఎందుకు ఒప్పించడం లేదని నిలదీశారు. ఇప్పటికే గ్రామ సభల్లో రైతులు స్పష్టంగా తమ అభిప్రాయాల్ని చెప్పారని,కానీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా ప్రాజెక్టుపై ఎలా ముందుకెళ్తారన్నారు. ఈ సమస్యను టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లా మని, కచ్చితంగా బాధితులకు న్యాయం చేద్దామని హామీ ఇచ్చినట్టు శ్రీరామ్ తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందొద్దన్నారు. ప్రతి రైతుకు వారికి ఆమోద యోగ్యమైన పరిహారం వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ ప్రభుత్వానికి ఇక మిగి లింది మూడు నెలలేనని,ఆ తరువాత చంద్రబాబు పాలన వస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్‌బాబు, మండల కన్వీనర్ కర్ణం ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, అశ్వర్థరెడ్డి, కనుమ చంద్ర, తుమ్మల సూరి, గద్దం మోహన్ మల్లెల నారాయణస్వామి, కోట్ల బాబి,వినోద్ బాబు, కొల సాని చంద్ర, గోసల కృష్ణమూర్తి, సూర్యశేఖర్ రాజు, జనసేన మండల కన్వీ నర్ జయచంద్ర, గుణశేఖర్, మారుతి, సీనా పాల్గొన్నారు.

ఉచితంగా తాగునీటి బోరు

విశాలాంధ్ర-బత్తలపల్లి: ధర్మవరం నియోజకవర్గం తెదేపా బాధ్యుడు పరిటాల శ్రీరామ్ ఔదార్యాన్ని చాటుకున్నాడు. బత్తలపల్లిలోని చంద్రప్రియనగర్‌లో నివాస ముంటున్న దాదాపు 75 కుటుంబాల ప్రజలు తాగునీటితో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ప్రజలు కోరడంతో స్పందించిన శ్రీరాం తన తండ్రి పరి టాల శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో బోరు, మోటారు ఏర్పాటు చేశారు. సమృద్ధిగా నీరు పడింది.

నష్టపరిహారం పెంచి పునరావాసం కల్పించాలి

కదిరి గేటు రైల్వే ఓవర్ బ్రిడ్జ్ బాధితుల ఆవేదన

విశాలాంధ్ర-ధర్మవరం: కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో బాధితులుగా తమకు అన్యాయం జరిగిందని తెలుపుతూ శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ నష్టపరిహారం పెంచ డంతోపాటు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ తమ కష్టాన్ని టిడిపి నాయకులతో తెలుపుకున్నా మని వారు మద్దతు ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు న్యాయం జరిగేంతవరకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరిం చారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉన్నపలంగా ఇళ్లను కూల్చివేయడం సమంజసమేనా అని ఆర్డీవోను ప్రశ్నించారు. ఇల్లు కోల్పోతున్న బాధితులకు ల్యాండ్ అక్విజేషన్ ప్రకారం రీ సర్వే చేయించి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో బాధితులతో కలిసి ఆందోళన చేపడుతామని టిడిపి నాయకులు తెలి పారు. అనంతరం ఆర్డిఓ రమేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమములో టిడిపి నాయకులు ఫణికుమార్, పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, కేశగాళ్ల సీనా, గోసల శ్రీరాములు, పఠాన్ బాబు ఖాన్, అత్తర్‌రహీం భాషా పాల్గొన్నారు.

మానవ సేవ దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: మానవ సేవ దైవ సేవతో సమానమని శ్రీ సత్యసాయి సేవాసమితి నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో భగవాన్ సత్యసాయి బాబా వారి ఆశీస్సులతో రోగులకు, వారి సహాయకులకు 340 మందికి భోజనపు ప్యాకెట్లను వైద్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదుపరి గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు చింత పెద్ద ఓబులేసు వారి కుటుంబం వ్యవహ రించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మానవ సేవను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా సమితి వారు చేస్తున్న అన్నదాన కార్యక్రమం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని, రోగులకు ఇది వరం లాగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో 17 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

-ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు రాష్ట్ర ఏఐటీయూసీ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం తహసీ ల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వెయ్యి రూపాయలు వేతనాలు ఇస్తామని చెప్పి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు హామీ నెరవేర్చలేదన్నారు. అదేవిధంగా అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రూ.26 వేల జీతం ఇవ్వాలని రిటైర్మెంట్ సౌకర్యంతో పాటు ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలని మినీ అంగన్వాడీ సెంటర్ల మెయిన్ సెంటర్‌లుగా మార్చి ప్రమోషన్లు కల్పించాలని, అంగన్వాడీలలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని జోక్యాన్ని నివారించాలని గ్రావిటీ అమలు చేయాలని ఈ సమస్యలపైన రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ జిల్లా కన్వీనర్ సంపూర్ణమ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్‌రెడ్డి, హిందూపురం ప్రాజెక్టు నాయకులు. శైలజ, మాలిని, ఆనందమ్మ, భాగ్యమ్మ, శశికళ, రుక్మిణి, లక్ష్మీదేవి, చంద్రకళ, లీలమ్మ పాల్గొన్నారు.

కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: కలెక్టర్ అరుణ్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూ పురం అధికార పార్టీ నేతలపై చర్యలు తీసు కోవాలని డిక్కీ రాయలసీమ జోనల్ ప్రెసి డెంట్ వెంకటరమణ కోలా డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇటీ వల పుట్టపర్తి పర్యటన సందర్భంలో కొందరు అధికార పార్టీ నేతలకు వీఐపీ పాసులు ఇవ్వలేదని ఆక్రోశంతో కలెక్టర్‌పై నిందలు వేయడం సహేతుకం కాదన్నారు. వీఐపీ పాసుల విషయంలో ప్రోటోకాల్‌ని అనుసరించి పాసులు మంజూరు చేస్తార న్నారు. నియమ నిబంధనలు తెలుసుకోకుండా దీనికి కారణం కలెక్టరే నంటూ ఒక బాధ్యత గల ఐ.ఏ.ఎస్. అధికారిని దూషించిన నేతలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పాత్రికేయుడు మృతికి సంతాప సభ

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణ కేంద్రంలో ని రహదారులు భవనాల అతిథి గృహంలో శుక్రవారం సీనియర్ పాత్రికేయులు రవూఫ్ సంతాప సభ ఏర్పాటుచేసి ఆయన పాత్రికేయ వృత్తికి సమాజానికి చేసిన సేవలు గురించి వక్తలు కొనియాడారు. రావుఫ్ 1984 నుంచి ఉదయం దినపత్రికకు పాత్రికేయుడిగా పనిచేశాడని, చనిపోయే వరకు సహకార శక్తి అనే సొంత పత్రికను నడుపుకుంటూ ఎడిటర్‌గా పనిచేశాడని తెలిపారు. ఆయన కుటుం బానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి సవిత, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, మండల అధ్యక్షులు గీతా రామ్మోహన్‌రెడ్డి, కన్వీనర్ బాబు, సమత అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, రామకృష్ణ, అమృత యాదవ్, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఎం కార్యదర్శి హరి పాల్గొన్నారు

గ్రామ పంచాయతీలకు నిధులు లేక నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి..

.. మాట్లాడుతున్న సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత, సర్పంచులు మాట్లాడుతూ ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నికలలో ఎన్నుకోబడిన సర్పంచులు ప్రస్తుతం గ్రామాలలో ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారని, దీంతో పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని అన్నారు. దీనివల్ల ప్రజలు కనీసం తాగునీరు, రోడ్లు, లైట్లు, కాలువలు లేక పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా మా గ్రామ పంచాయితీలకి ఇవ్వవల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా మా స్థానిక ఆదాయ వనరుల ద్వారా వచ్చే మా స్వంత నిధులను కేంద్ర ప్రభుత్వం మా గ్రామాల అభివృద్ధి కోసం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించివేసి తన సొంత పథకాలకు, అవసరాలకు దారి మళ్ళించుకొందని ధ్వజమెత్తారు. వాలంటీర్లను, గ్రామ సచివాలయాలను 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243జి,11వ షెడ్యూల్లో పేర్కొన్న ప్రకారం గ్రామ పంచాయతీలలో విలీనం చేసి, సర్పంచ్ల ఆధ్వర్యంలోనే అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ల ఎం.పి.టి.సిల గౌరవవేతనాలను రూ.15 వేలకు, ఎం.పి.పి, జడ్.పి.టి.సిలకు రూ.30 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర- అగళి : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి ఆసక్తి వున్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఈ పథకంలో వడ్రంగి కమ్మరి కుమ్మరి శిల్పాకారు రజకులు చెప్పులు కుట్టేవారు తదితర కులవృత్తుల వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. కావున ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి15 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శిక్షణ పొందిన వారికి 15 వేల రూపాయల టూల్ కిట్టు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన వారికి ఐడి కార్డుతోపాటు సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు లోన్ అవసరం వున్నవారికి రుణాలు అందిస్తారన్నారు. చేతివృత్తులవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఆటో డ్రైవర్లు ట్రాఫికు నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని ఎస్సై సురేష్‌బాబు తెలిపారు. సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండలంలోని ఆటో డ్రైవర్లకు శు క్రవారం అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో నడిపేటప్పుడు మొబైల్ ఫోన్లో మాట్లాడుకోకుండా ఆటోలో నిబంధనల మేరకే ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలన్నారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఆటో తోలేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఆపకూడదని అలా ఆపడం ద్వారా ట్రాఫిక్ సమస్య అధికమవుతుందన్నారు.

పుట్టపర్తి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆదేశం మేరకు పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు వి.బి. భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక ఎన్నికల నిర్వహణ అధికారులు నారాయణరెడ్డి, రామచంద్రరెడ్డి సమక్షంలో శుక్రవారం సాయంత్రం పుట్టపర్తి ఎయిర్పోర్ట్ వద్ద నున్న జిల్లా సంఘం కార్యాలయంలో పుట్టపర్తి తాలుకా నూతన సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. వివిధ శాఖ లకు చెందిన ఉద్యోగులు నామినేషన్ల పత్రాలను అందజేశారు. మొత్తం 19మందితో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది.

పుట్టపర్తి తాలూకా అధ్యక్షుడిగా రెవెన్యూ శాఖకు చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి (బుక్కపట్నం)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సహాధ్యక్షులుగా ఐఅండ్ పిఆర్ శాఖకు చెందిన ఏపీఆర్ఓ వై.ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా బి.వి.రమణ వైద్య ఆరోగ్యశాఖ(పుట్టపర్తి) ట్రేజరర్‌గా నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్ర కళ, నరసింహులు, చంద్రనాయక్, ప్రభాకర్, సోమశేఖర రెడ్డి, మల్లికార్జున, జాయింట్ సెక్రటరీలుగా గోపాల్ రెడ్డి, చంద్ర, ప్రసన్న కుమార్, సూర్య నారాయణ ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరిగినట్లు ధ్రువీకరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి నూతన కార్యవర్గం సభ్యులకు ఎన్నికైన పత్రాలను నూతన కార్యవర్గ సభ్యులకు అందజేసి తాలుకా సంఘాన్ని ప్రకటించి సభ్యులందరినీ ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఆనంతరం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వేరు వేరుగా మాట్లాడుతూ ఉద్యోగుల

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్‌లో రన్నర్స్‌గా ధర్మవరం బాలికల జట్టు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్న మెంట్లో రాణించి రన్నర్ గా ధర్మవరం బాలికలు జట్టు, తృతీయ స్థానంలో ధర్మవరం బాలురు జట్టు నిలవడం గొప్ప విషయ మని ధర్మంబా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదాత్తుల్ల తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం హాజరై మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు చిత్తూరు పీఈఎస్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగిన నాలుగవ అండర్-16 ఏపీ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ టోర్నమెంట్‌లో ధర్మవరం విద్యార్థుల రాణించి, ప్రథమంగా పట్టణ బాస్కెట్‌బాల్ జట్లు రాష్ట్రస్థాయిలో బాలికల జట్లలో రన్నర్స్ జట్టుగా బాలి కల జట్లలో జట్టుగా, ధర్మవరం బాలికల జట్టు నిలిచిందని కొనియా డారు. ఫైనాన్‌లో చిత్తూరుతో పోరాడి, రన్నర్స్‌గా నిలిచిందని, అలాగే బాలుర జట్టు తృతీయ స్థానంలో నిలిచిం దని తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించిన ధర్మవరం జట్లను, కోచ్ సంజయను సీఐతో పాటు కమిటీ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

చేనేత కార్మికులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శాంతినగర్‌లో ఇలియాజ్ అనే చేనేత కార్మికులపై వైసీపీ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని, నిందితులు పెట్టుబడి దారులు తేజ, బాలకృష్ణను వెంటనే అరెస్టు చేసి తగిన న్యాయం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు కోరారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇలియాజును సిపిఐ నాయ కులు పరామర్శించి ధైర్యం చెప్పారు. వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత కార్మికులు బడుగు బలహీన వర్గాలపై దాడులు అధికంగా అయ్యాయని, ఇకపై చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిం చారు. పరామర్శించిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి వై.రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష, కార్య దర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ, పోలా లక్ష్మీనారాయణ, ప్రసాద్, రామాంజనేయులు ఉన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 09, డిసెంబర్ 2023

ఎయిడ్స్ నియంత్రణపై గోడపత్రికల విడుదల

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డీఏపీసీ యూ అనంతపురం వారి ఆదేశాల ప్రకారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రిడ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మానేజర్ నరేష్ పాల్గొని హాజరు అయిన విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన, గోడ పత్రికలు విడుదలచేసి, హెచ్ఐవి పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఏఆర్‌టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అనే విషయాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్, భాస్కర్ అవగాహన కల్పించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.శివ లీలావతి,స్టాఫ్ జ్యోతి,శైలజ ,రిడ్స్ సిబ్బంది నరేష్‌బాబు, భాస్కర్, శకుంతల శంషాబాద్, షెక్షవలి అనిలా, అలివేలు,అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోనే బైరాపురం పంచాయతీలో నే బైరాపురం, సాయి నగర్, ఓబుల్ దేవరపల్లి, గొనుకుంటపల్లి గ్రామాలలో గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు.మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి వస్తున్నందున, మండలంలోని ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

ఎస్కేయూ బోధనేతర అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డి ఎన్నిక

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బోధనేతర సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.శివశంకర్, జనరల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ శనివారం ఎన్నిక అయ్యారు. ఎన్నికైన ఉద్యోగులను అధ్యాపక బృందం,బోధ నేతర సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

జగనన్నకు చెబుదాం...సమస్యలు వెల్లువ

విశాలాంధ్ర - పుట్లూరు : మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు శుక్రవారం జగనన్నకు చెపుదాం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో,పుట్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ హాజరై మండలంలో పలు గ్రామాల నుంచి వచ్చిన వారి సమస్యలను అర్జీ రూపంలో తీసుకొని ఇవ్వడం జరిగిందన మండల అధికారులు తెలియజేశారు. ఇందులో వివిధ శాఖలకు సంబంధించిన 63 అర్జీలు రావడం జరిగిందని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత ఉద్యగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : క్యారీనౌ అనే ప్రముఖ సంస్థ ద్వారా స్థానిక అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్ నందు యువతకు ఇంటర్న్ షిప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాతి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాతి జీవన్ కుమార్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.శశాంక మౌళి, ప్రముఖ పారిశ్రామిక వ్యవస్థాపకులు సుబ్బరాజు మరియు వెంకట్ మరియు క్యారీ నౌ వ్యవస్థాపకులు కృష్ణా రెడ్డి, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరక్టర్ సుంకర రమేష్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి పుశ్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు వై.పవన్, ఎంటీప్రెసురార్ రాఘవేంద్ర యాదవ్, భరత్‌సాయి, తేజస్విని, ఏర్రిస్వామి, క్యారీ నౌ సంస్థ సభ్యులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

నేడు కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: మండల పరిధిలోని మల్లాపురం గ్రామం సమీపంలో వెలసిన విప్ర మలై నవ నరసింహ స్వామి కార్తీక దీపోత్సవం నేడు ఘనంగా నిరువహించ నున్నట్లు ఆలయ కమిటీ వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా శనివారం దేవాలయంలో జరగబోవు కార్యక్రమానికి భక్తాదులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. సాయంకాలం 5 గంటలకు జరుగు కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని వారు తెలిపారు.

నేడు పూల రథోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి వారి పూల రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు,కార్యనిర్వహణ అధికారి నరసింహారెడ్డి తెలిపారు.కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా నేడు సాయంత్రం జరుగుతున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

వైయస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ : విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వన్నూరప్ప (38)కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద 10వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం సర్పంచ్ సుశీల ఉమాశంకర్, ఎంపీటీసీ ఓబులేష్,వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్షావలి అందజేశారు. మిగతా 90వేలు రూపాయలు త్వరలోనే వారి కుటుంబ అకౌంట్లో జమ అవుతుందని వారు తెలిపారు.

కార్తీక దీపారాధన మహోత్సవం

విశాలాంధ్ర-రాయదుర్గం, రూరల్: పట్టణ సమీపంలోని చెక్ పోస్ట్ దగ్గర వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు రెండవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం దేవాలయం నందు కార్తీక దీపారాధన మహోత్సవాన్ని సాయంకాలం 6,గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తాదులు స్వామివారి సేవకు నూనె, దీపాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని వైద్య అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అవగాహన కల్పించారు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఓనాగమణి,ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో పోలీస్ స్పోర్ట్స్ ,గేమ్ మీట్ ప్రారంభం

జిల్లా ఎస్పీ ఆదేశాలతో సబ్ డివిజనల్ పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ లు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లాలో ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్ మీట్ ప్రారంభమయ్యాయి. శుక్రవారం సబ్ డివిజనల్ పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ లు జరిగాయి. ఉదయం కళ్యాణదుర్గం, అనంతపురం జట్ల మధ్య 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. వీటిల్లో అనంతపురం సబ్ డివిజనల్ పోలీసు జట్టు విజయం సాధించింది. సాయంత్రం.. అనంతపురం రూరల్ మరియు గుంతకల్లు పోలీసు సబ్ డివిజన్ల జట్ల మధ్య 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ జరిగింది. గుంతకల్లు సబ్ డివిజనల్ పోలీసు జట్టు గెలుపొందింది. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, ఆర్ ఎస్ ఐ లు ప్రవీణ్ కుమార్, మగ్బూల్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల దినోత్సవ కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర - కూడేరు : అనంతపురం ఉమ్మడి జిల్లా కేంద్రం ఎన్‌జీఓ హోంలో ఈనెల 21న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే 64వ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంనకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వికలాంగులు వృద్ధులు పడుతున్న కష్టాలను మందకృష్ణ మాదిగ గుర్తించి వికలాంగుల కోసం వారి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశాడని,ఆ పోరాటాల ద్వారానే నేడు వికలాంగులు రూ.3 వేల పెన్షన్ తీసుకుంటున్నారని, ప్రస్తుతం అన్ని ధరలు పెరగడంతో రూ.6 వేల పెన్షన్ పెంచాలని, పలుమార్లు ప్రభుత్వానికి తెలిసే విధంగా ఉద్యమాలు చేయడం జరిగిందని, తక్షణమే ప్రభుత్వం ఆరువేల రూపాయలు పెన్షన్ పెంచాలని, వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, జగనన్న కాలనీలలో వికలాంగులకు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అన్నారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాలఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మండల నాయకులు సింగంపల్లి రామాంజనేయులు, కదిరప్ప, నాగిరెడ్డిపల్లి ఎర్రి స్వామి, శేఖర్, రామంజి, సిద్ధప్ప తదితరులు పాల్గొని వికలాంగుల దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.

ఆనిమేటర్ పై ఫిర్యాదు

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని ముత్యాల వారి పల్లి చెందిన ఆనిమేటర్ శంకరప్పపై తనకల్లు పోలీసులకు శుక్రవారం ముత్యాలవారి పల్లి గుంటి గంగమ్మ మహిళా సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘం సభ్యులు పదిమందికి గాను 10 లక్షల రూపాయలు అనంత గ్రామీణ బ్యాంకు వారు అందించగా అందులకు కట్టాల్సిన కంతులు నెలకు ఒక్కొక్క సభ్యుడు 5000 ప్రకారం ప్రతినెల కడుతూ ఉండేవారము కొన్ని నెలలు ఆనిమేటరు చేతికి కట్టడంతో అతను కొన్ని కంతులు కట్టి కొన్ని కంతులు ఎగవేయడంతో బ్యాంకు సిబ్బందిని అడిగి వివరాలు తీసుకొని ఆ వివరాల ప్రకారం దాదాపుగా 1,35,000 వరకు బ్యాంకుకు చెల్లించకుండా మోసం చేశాడని బాధితులు వాపోయారు ఈ విషయంపై జిల్లా అధికారులకు, మండల అధికారుల దృష్టికి పోయినా కూడా ఫలితం లేకపోవడంతో ఎట్టికేలకు ఎస్ఐ రాజశేఖర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భాధితులకు డబ్బు ఇప్పిచ్చడంతోపాటు అతనిపైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదులో సంధ్యారాణి, మంగమ్మ, అంజనమ్మ, శివమ్మ గంగులమ్మ చిన్న పాప, భవాని, తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యం కార్మికులకు వేతనాలు చెల్లించడి

విశాలాంధ్ర-బొమ్మనహల్: మండలంలో ఉన్న పారిశుద్ధ్యం కార్మికులకు వేతనాలు చెల్లించాలని శుక్రవారం ఎంపీడీఓ షకిలాబేగంకు వినతి పత్రం అందజేశారు. ఎఐయుటియుసి అధ్యక్షులు రాఘవేంద్ర అధ్వర్యంలో కార్మికులకు వినతి పత్రం అందజేశారు. పన్నెండు నెలలుగా వేతనాలు రాలేదని, వేంటనే చెల్లించి ప్రతి నెల స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ద్వారా ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టీడీపీతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: టీడీపీతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ అని వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని అర్బన్ టీడీపీ శ్రేణులు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు 45,46,47 డివిజన్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించి గ్యారెంటీ బాండ్లను అందించారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ దేవళ్ళ మురళీ, యూనిట్ ఇంచార్జులు బోయ మూర్తి, దలవాయి రమాదేవి మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బూత్ ఇన్చార్జిలు దలవాయి వెంకటేష్, ఈశ్వరమ్మ, సల్మాన్ భాష, పీట్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం - ఆంధ్ర క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనం లో శుక్రవారం ఆడదాం - ఆంధ్ర క్రీడాకిట్లను ఎంపీడీవో అధ్యక్షతన మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ చేతుల మీదుగా సచివాలయ సిబ్బందికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని బొంబాయి రమేష్ నాయుడు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట నాయుడు, ఎంఈఓ కాశప్ప, ఈ ఓ ఆర్ డి వెంకటేశ్వర్లు, ఏవో నాగేశ్వర్ రెడ్డి, కొట్టాలపల్లి ప్రసాద్ రెడ్డి, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-కూడేరు: కరువు సహాయక చర్యలు చేపట్టాలని స్కేలాఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని శుక్రవారం కూడేరు మండల తహసీల్దార్‌కి మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు వీరప్ప, కరీం తదితరులు పాల్గొన్నారు.

10 న జనసేన కార్యాలయాలు ప్రారంభం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ అనంతపురంలో ఆయన స్వగృహంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యకర్తలు ప్రజలకు నిత్యం జనసేన పార్టీ సేవలు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడీసీ మండలం, ఆమడగురు మండల జనసేన పార్టీ కార్యాలయాలను ఈనెల 10న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, 14 నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు కార్యకర్తలు, టిడిపి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో సుంకన్న (50)అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు శుక్రవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్, బంగి లోకేష్ లు రూ. 5వేలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందించారు. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే చంద్రన్న భీమా వచ్చేది అని అన్నారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు టిడిపి నాయకులు భరోసా కల్పించారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప నటరాజ్ నాగేష్ తిప్పయ్య పాల్గొన్నారు.

స్పందించని వెటర్నరీ డాక్టర్

విశాలాంధ్ర - పుట్లూరు : మూడు రోజులుగా మేక డెలివరీ కాలేక త్రీవ కష్టాలు పడుతుందని గురువారం నుంచి వెటర్నరీ డాక్టర్‌కు ఫోన్ చేస్తున్న స్పందించ లేదని, ఉచిత సలహాలు మాత్రమే ఇస్తున్నారని, ఎవరో ఒకరిని పంపిస్తాను అని సమాధానం ఇస్తున్నారని, పశువుల బాగోగులు చూడాల్సిన అధికారినే అలా అనే సరికి మేక డెలివరీ కాలేక ఏమైపోతుందోనని అరికటవేముల గ్రామానికి చెందిన బాల కొండయ్య బాధిత మేకల కాపరి వాపోతున్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈవీఎంల వినియోగంపై శుక్రవారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయంలో ఓటర్లకు అవగాహన కనిపించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయంలో ఈవీఎంల అవగాహన కేంద్రాన్ని తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ప్రారంభిం చారు. సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీప్యాట్ల వినియోగంపై కార్యాలయానికి విచ్చేసిన ప్రజలకు ఓటింగ్ వేసే పద్ధతిని వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శుక్రవారం వైసిపి కార్యకర్త చిట్టెం బాల రెడ్డి, కుటుంబ సభ్యులతో వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా బాల రెడ్డి కుటుంబానికి వృద్ధాశ్రమంలోని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెం బాలిరెడ్డి భార్య నాగేశ్వరమ్మ , కుమారులు మహేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారినీ కఠినంగా శిక్షించాలని వినతి



విశాలాంధ్ర-పెనుకొండ : సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ బాబుపై అనుచితమైన వ్యాఖ్యలు చేసిన హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా ,మరియు మార్కెట్ చాంద్బాషా, వీరిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పెనుకొండ సబ్ డివిజన్ల పోలీస్ ఆఫీసర్ హుస్సేన్ పీరాను కలిసి ఫిర్యాదు చేశారు. సమాజంలో జిల్లా కలెక్టర్ల పట్ల గౌరవ మర్యాదలు ఉన్నాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పట్ల ఉన్నాదని కలెక్టర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఈ సంఘటన బహుజన చైతన్య వేదిక తీవ్రంగా ఖండిస్తున్నాదనీ ప్రజలకు సేవ చేసే అధికారులకు ఎల్లప్పుడూ బహుజన చైతన్యవేదిక అండగా ఉంటుదని ఈ సంఘటనలో దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని బహుజన చైతన్య వేదిక డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ, వెంకటేష్ , రవికుమార్, రొద్దం బాబు ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పౌష్టికాహార కిట్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: గర్భిణీ, బాలింతల సంపూర్ణ పౌష్టికారం కోసం ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో సరఫరా చేస్తున్న పౌష్టికార పప్పు దినుసుల కిట్లను సకాలంలో పంపిణీ చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి పేర్కొన్నారు. కొండకమర్ల లోని పలు అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం ఆమె సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలకు హాజరైన చిన్నారులు, గర్భిణీలతో పౌష్టికారం అందుతున్న తీరు గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా అంగన్వాడి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు భారతి, రత్నమ్మ, హెల్పర్ సులోచన, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాసం వనభోజనాలు

విశాలాంధ్ర-రొద్దం: సత్య సాయి జిల్ల స్థానిక పంచాయతీ పరిధి చిన్న చిన్న గువ్వపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత గ్రామ రెవెన్యూ అధికారి ఆర్ నాగిరెడ్డి కుటుంబీకులు పూర్వం నుండి ఆనవాయితీగా కార్తీక మాసంలో వారి తోటలో వనభోజనాలు ఏర్పాటు చేసి బంధువులు,మిత్రులు,శ్రేయోభిలాషులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైకాపా, కాంగ్రెస్ దేశం తదితర పార్టీ నాయకులకు భోజన వసతి కి ఆహ్వానం పలికి భోజనాలు పెట్టడం వారి సాంప్రదాయం, ఈ కార్యక్రమం కాంట్రాక్టర్ రామకృష్ణారెడ్డి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అనంత ఆచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ప్రజల సమస్యలను తీర్చాలి



విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయా వరణలో సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులతో సర్వసభ్య సమావేశం ఎంపీపీ కౌసల్య అధ్యక్షతన నిర్వహించారు. కరువు మండలంగా ప్రకటించాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. వైద్య సిబ్బంది ఓబులేసు మాట్లాడుతుండగా గత నాలుగైదు సర్వసభ్య సమావేశాలకు మండల డాక్టర్లు రావడంలేదని అందులో ముఖ్యంగా 104 దండువారిపల్లి మరికొన్ని గ్రామాలకు వెళ్లడం లేదని సర్పంచ్ రామచంద్రారెడ్డి తెలిపారు. బాలసముద్రం గ్రామంలో మినీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే కొక్కంటి క్రాస్‌లో ప్రైవేట్ ల్యాబ్ లు,ఆర్ఎంపీ డాక్టర్లు ఆసుపత్రులు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మండల కోఆప్షన్ సభ్యుడు రహంతుల్లా కోరారు. స్టేట్ బ్యాంక్ నందు పాడి పశువులకు సబ్సిడీ రుణాల అందించలేదని వారి నిర్లక్ష్యం వహిస్తున్నారని మిగతా బ్యాంకు లాగే ఈ బ్యాంకు లోను అన్ని రకాల రుణాలు మంజూరు చేసే విధంగా చూడాలని వైస్ ఎంపీపీ రమణమ్మ నాగలక్ష్మి తెలిపారు. నాణ్యమైన కరెంట్ అందించాలని ఏఈ శ్రీకాంత్ ను ఎంపీటీసీ సభ్యులు కోరారు.. మరాలపల్లి పడమటి వారి పల్లి, ఒడ్డుమరవపల్లి, పోమే నాయక్ తండలో అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ ను కోరారు. దండువారిపల్లి వేపలపల్లి గేమే నాయక్ తండ గ్రామాల ప్రభుత్వ పాఠశాల భవనాలలో పెంచులు ఊడి విద్యార్థిని ఇబ్బంది పెడుతున్నారన్న విషయము ఏంఈవో లలితమ్మ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నత అధికారులకు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూల నరసింహులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కవిత, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ కొండా మల్లికార్జున, ఎంపీటీసీ, వెంకటసుబ్బమ్మ, ఆదినారాయణ, సర్పంచ్ కృష్ణారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రాప్తాడు : దేశ ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ఇన్చార్జ్ అధికారి సచ్చింద్రకుమార్ పట్నాయక్, లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం రాప్తాడు మండలంలోని ఎం.బండమీదపల్లి గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ అధికారితోపాటు జేసీ కేతన్ గార్గ్ తదితరులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 17 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆయా పథకాల కింద సహాయం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. జేసీ వ్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ వికసిత్ భారత్ యాత్రలో భాగంగా ప్రతి పంచాయతీకి వ్యాన్ పంపి 17 పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని.. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. అర్హత ఉన్న సచివాలయాలలో దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా లబ్ధి చేకూరుస్తామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు, సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, ఐసిడిఎస్ స్టాల్స్ లను వారు పరిశీలించారు.తదనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ఇన్చార్జ్ అధికారి, జాయింట్ కలెక్టర్ లకు డీపీఓ, తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డీపీఓ ప్రభాకర్ రావు, క్వాలిటీ కంట్రోల్ ఏజీఎం సందీప్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, డిఎస్ఓ శోభారాణి, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఎల్డిఎం సత్యరాజ్, సర్వే శాఖ ఎడి రూప్లనాయక్, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, నాబార్డు ఎల్డిఎం అనురాధ, తహసీల్దార్ మునివేలు, సర్పంచ్ ఉమాదేవిపక్కీరప్ప, ఎంపీడీవో సాల్మన్, ఎంపీటీసీ రుక్మిణమ్మ, ఏఓ, హెచ్ఓ శేఖర్ రెడ్డి, రత్నకుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీరామ ఆలయం పునః నిర్మాణానికి శుక్రవారం బ్రాహ్మణులు వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ నిర్వహించారు. పురాతన దేవాలయం శిథిలావస్థకు చేరుకోన్నా తరుణం లో ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు పాత దేవాలయం స్థానంలో రూ.కోటి వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం దేవాలయం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నారాయణ శాస్త్రి, సీతారామ శాస్త్రి, రఘురామ శాస్త్రి, సుబ్రహ్మణ్యం శాస్త్రి, నివృత్త కరణం శ్రీనివాసరావు తనయుడు కృష్ణమూర్తి విశ్రాంత బ్యాంక్ మేనేజర్, రాజారావు, ప్రకాష్, భాస్కర్, హనుమంతరావు, వెంకటేష్ కుమార్, గ్రామప్రజలు సర్పంచ్ హనుమంతరాయప్ప,ఫణీంద్ర కుమార్,వెంకటేష్,పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ పాల్గొన్నారు.

రైతులు పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఖరీఫ్‌లో పండించిన వ్యవసాయ పంటలైన వేరుశనగ , కంది, మొక్కజొన్న,రాగి వంటి పంటలు పండించిన రైతులు పంట నమోదు తప్పక నమోదు చేసుకోవాలని జిల్లా అగ్రి అడ్వైజర్ చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాన్ని ప్రభుత్వము కరువు మండలం గా ప్రకటించినది అందుకుగాను మండలంలో ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను పంట నమోదు తప్పక చేయించుకోవాలని తెలిపారు.వేరుశనగ,కంది రాగి,మొక్కజొన్న, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద జాబితాఅధికారులకు సమర్పించడం జరిగిందని కేంద్ర ప్రభుత్వము నిర్ణయం ద్వారా ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయఅధికారి సతీష్ బాబు, ఉద్యాన శాఖ అధికారి నవీన్ కుమార్ మండల అగ్రి అడ్వైజర్ చైర్మన్ వెంకట చౌదరి, ఏఈఓ సుధా , రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అగళి : మండల కేంద్రంలోవెలసిన మహాలక్ష్మి అమ్మవారి 14వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం వేకువజాము నుండి గణపతి పూజ, గంగ పూజ, కలస పూజ, నవగ్రహ పూజ,కలశ స్థాపన, పంచామృతాభిషేకం నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి అర్చకులచే విశేష పూజలు,మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు. మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహాలక్ష్మి దేవాలయ నూతన సముదాయ భవనాన్ని ప్రారంభించారు. ఈ వార్షికోత్సవ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు లోనే పుట్టపర్తి రోడ్డు నందు ఉంటున్న బోయనిర్మల అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందింది.ఈ విషయం తెలుసుకొని జిల్లా వాల్మీకి సాధికారిక కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బండ్లపల్లి రాజు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 7వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు వీరి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి అందాల్సిన వాటిని త్వరగా అందే విధంగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు శ్రీరాములు, చంద్ర ,లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: తెలుగుదేశం పార్టీలో వాల్మీకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని టిడిపి వాల్మీకి సాధికారత అధ్యక్షులు రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం శిల్పారామంలో జిల్లావ్యాప్తంగా వాల్మీకి సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో వాల్మీకి కులస్తులు టిడిపి మద్దతుదారులుగా ఉన్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 40000 మంది వాల్మీకులు ఉన్నారని అందులో 80 శాతం మంది వాల్మీకి కులస్తులు టిడిపికి మద్దతుగా ఉన్నారని, వైసీపీ పార్టీకి కేవలం 30 శాతం మాత్రమే మద్దతుదారులుగా ఉన్నారన్నారు. వైసీపీ పార్టీలో బోయ వాల్మీకి లకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిందని, అలాగే టిడిపిలో కూడా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నామన్నారు. జిల్లాలో ఒక ఎమ్మెల్యే స్థానం, ఒక ఎంపీ స్థానం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు, పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు వాల్మీకు లను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నామన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో పార్టీ విజయానికి బోయ వాల్మీకిలో పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీరాములు, రాజప్ప, శంకర్ పాల్గొన్నారు.

ఎస్పి ని కలిసిన మధుమతి రెడ్డి



విశాలాంధ్ర - హిందూపురం : జిల్లా ఎస్పి మాధవ రెడ్డిని, పుటపర్తి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా హిందూపురం వైస్సార్సీపీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి శుక్రవారం కలిసి, స్వర్గీయ చౌళూరు రామక్రిష్ణ రెడ్డి కేసు విషయం,ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. అనంతరం హిందూపురం నియోజకవర్గంలో ఇటువంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదని, ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని యస్ పిని కోరారు.